
TELUGU NEWS TIMES
# తెలుగు న్యూస్ టైమ్స్
జాతీయ దిన పత్రిక

J.M.Nayudu
Cell: 91 9840066999
SCCI
Sai Charan Comfort Inn
(Luxury Service Apartments)
Plot No. 1286 & 1345, 5th Street, Golden Colony,
Anna Nagar West Extn., Mugappair, Chennai-50.
Mobile : +91 9840089859, E-mail : saicomfortinn@gmail.com

సంపుటి : 3 | సంచిక : 248 | ఆదివారం 29 డిసెంబరు 2024 | పేజీలు : 4 | వెల రూ. 3 | ఎడిటర్ : సిహెచ్. ముకుంద రావు | 9043514736, 9840467131 | online E-paper



# ఇక సెలవు..



అనారోగ్యంతో తుదిశ్వాస విడిచిన భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అంత్యక్రియలు ముగిశాయి. ఢిల్లీలోని నిగమ్‌బోధ్ ఘాట్‌లో ఆయన పార్థివదేహానికి ప్రభుత్వ లాంఛనాలతో అంతిమ సంస్కారాలు పూర్తి చేశారు. కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ స్వయంగా పాడె మోశారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఉప రాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్, ప్రధానమంత్రి నరేంద్రమోదీ, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, జేపీ నడ్డా, కిరణ్ రిజిజు, కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా హాజరై మాజీ ప్రధానికి తుది వీడ్కోలు పలికారు. త్రివిధ దళాల అధిపతులు మన్మోహన్‌కు నివాళులర్పించారు. అంత్యక్రియలకు ఢిల్లీ ముఖ్యమంత్రి ఆతిశీ, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ హాజరయ్యారు. భూటాన్ రాజు జిగ్మే ఖేసర్ నాంగ్యల్ వాంగ్‌చుక్, విదేశీ ప్రతినిధులు పాల్గొన్నారు.

*- తెలుగు న్యూస్ టైమ్స్*

### తొలుత ప్రజల సందర్శనార్థం ఏఐసీసీ కార్యాలయానికి..


మన్మోహన్ పార్థివదేహాన్ని పార్టీ నేతలు, కార్యకర్తల సందర్శనార్థం శనివారం ఉదయం ఏఐసీసీ ప్రధాన కార్యాలయానికి తీసుకువచ్చారు. కాంగ్రెస్ నేతలు రాహుల్, సోనియా, ప్రియాంక గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎంపీ మల్లు రవి తదితరులు నివాళులర్పించారు. తర్వాత అక్కడినుంచి నిగమ్‌బోధ్ ఘాట్ వరకు అంతిమయాత్ర కొనసాగింది. ఈ సమయంలో రాహుల్.. మన్మోహన్ కుటుంబం వెన్నంటే ఉన్నారు.

### అమెరికా అధ్యక్షుడు బైడెన్ సంతాపం

మన్మోహన్ సింగ్ మృతికి అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ సంతాపం తెలిపారు. మాజీ ప్రధాని సతీమణి గురుశరణ్ సింగ్, కుటుంబసభ్యులకు బైడెన్ దంపతులు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈమేరకు వైట్‌హౌస్ ఓ ప్రకటన విడుదల చేసింది.

- ముగిసిన మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ అంత్యక్రియలు
- ప్రభుత్వ లాంఛనాలతో అంతిమ సంస్కారాలు పూర్తి
- తుది వీడ్కోలు పలికిన రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోదీ, ఇతర ప్రముఖులు
- పాడె మోసిన కాంగ్రెస్ ఎంపీ రాహుల్‌గాంధీ

## ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు..
# తెలుగువారికి గర్వకారణం



**విజయవాడ:** ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు నిర్వహించుకోవడం తెలుగు వారికి గర్వకారణమని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. మాతృభాషను భవిష్యత్ తరాలకు పదిలంగా అందించడమే లక్ష్యంగా ఈ మహాసభలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమం జరిగే ప్రాంగణానికి అమరజీవి పొట్టి శ్రీరాములు పేరును పెట్టడం, ఆ మహానుభావుడు తెలుగు జాతి కోసం చేసిన త్యాగాన్ని ప్రతి ఒక్కరికీ గుర్తు చేస్తోంద న్నారు. ప్రధాన వేదికకు తెలుగు భాషాభివృద్ధి కోసం గణనీయ కృషి చేసిన రామోజీరావు పేరు పెట్టడం అభినందనీయమని చెప్పారు. ఈ మహాసభలకు విచ్చేసిన అతిథులకు, పాల్గొంటున్న తెలుగు భాషాభిమానులకు సీఎం ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమం విజయవంతం కావాలని కోరుకుంటూ.. నిర్వాహకులకు చంద్రబాబు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## ఇది వైకాపా రాజ్యం అనుకుంటున్నారా..



**కడప:** కడప రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గాలివీడు ఎంపీడీవో జవహర్ బాబును డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. బాధితుడికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం పవన్ మీడియాతో మాట్లాడారు. "గాలివీడు ఎంపీడీవో జవహర్‌బాబును అమాను షంగా కొట్టారు. అధికారులపై దాడి చేయడం వైకాపాకు కొత్త కాదు. ఆధిపత్యం, అహంకారంతో అధికారులపై దాడులు చేస్తే ఎలాంటి శిక్షలు పడతాయో చూపిస్తాం. అహంకారంతో వైకాపా నేతలకు కళ్లు నెత్తికెక్కాయి. ఇది కూట మి ప్రభుత్వం.. వైకాపా రాజ్యం అనుకుంటున్నారా.. ఖబడ్దార్. ఇష్టారాజ్యంగా చేయ లేరు. మీ అహంకారం ఎలా అణచి వేయాలో మాకు తెలుసు. చేసి చూపిస్తాం. అధికారులపై దాడి చేస్తే తోలు తీస్తాం" అని పవన్ హెచ్చరించారు. పులి వెందుల నియోజకవర్గంలో ఓ రైతు కుటుంబం ఆత్మహత్యపై పవన్ స్పందించారు. ఆ ఘటన బాధాకరమని.. దీనిపై విచారణ జరుగుతోందని పేర్కొన్నారు. రెండ్రోజుల క్రితం రైతు తన భూమి మ్యుటేషన్ పెట్టుకున్నారని.. ఎలాంటి పరిస్థితుల్లో ఈ ఘటన జరిగిందో నివేదిక వచ్చాక చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

## మెల్‌బోర్న్‌సెంచరీ వీరుడు నితీష్‌రెడ్డికి ఏసీఏ భారీ నజరానా



**నిజం న్యూస్, అమరావతి :** మెల్‌బోర్న్‌లో భారత్, ఆస్ట్రేలియా మధ్య జరుగుతున్న బాక్సింగ్ డే టెస్ట్ క్రికెట్ మ్యాచ్‌లో మొదటి ఇన్నింగ్‌లో శనివారం మూడో రోజు సెంచరీ చేసిన విశాఖ కుర్రాడు నితీష్‌రెడ్డిని ఆంధ్ర క్రికెట్ అసోషియేషన్ (ఏసీఏ) అభినందిస్తూ నజరానా ప్రకటించింది. ఏసీఏ తరుపున రూ.25 లక్షల నగదు ప్రోత్సాహకాన్ని అందజేస్తామని ఏసీఏ అధ్యక్షుడు, పార్లమెంట్ సభ్యుడు కేశినేని శివనాథ్ ప్రకటించారు.త్వరలోనే సీఎం చేతుల మీదుగా నగదు బహుమతిని అందిస్తామని వెల్లడించారు. దేశంలోనే అత్యాధునిక వసతులతో అమరావతిలో స్టేడియాన్ని నిర్మిస్తామని తెలిపారు. ఐపీఎల్ మ్యాచ్‌లు ఆడేలా విశాఖ స్టేడియం సిద్ధం చేస్తున్నామని పేర్కొన్నారు. ఏపీకి కూడా ఐపీఎల్ టీమ్ ఉండేలా ఏసీఏ ఆలోచన చేస్తోందని అన్నారు.

## నాపై ప్రతీకారంతో ఇంట్లో వాళ్లను ఇబ్బంది పెడుతున్నారు

**తాడేపల్లి:** తనపై ప్రతీకారం తీర్చుకోవాలని నా ఇంట్లో ఆడవాళ్లను ఇబ్బంది పెడుతున్నారని మాజీ మంత్రి పేర్ని నాని మండిపడ్డారు. ఏదో ఒక రకంగా నన్ను, నా భార్యను అరెస్ట్ చేయాలని చూస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రేషన్ బియ్యం మాయం కేసులో తనపై జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని మాజీ మంత్రి పేర్ని నాని ఖండించారు. ఈ విషయంలో అధికారుల దర్యాప్తు కంటే సోషల్ మీడియాలో రచ్చ ఎక్కువైందని, పోలీసుల విచారణ పూర్తి కాకముందే ఉద్దేశపూర్వకంగా తనను దొంగగా ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం తాడేపల్లి లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లా డారు. "అద్దె కోసమే గోడౌన్ కట్టుకున్నాం. తప్పుడు పనులు చేయడానికి కాదు. సివిల్ సప్లై అధికారులు నా భార్య జయసుధకు చెందిన గోడౌన్‌లో స్టాక్ ఉంచారు. టెక్నికల్‌గా మా తప్పు లేకపోయినా.. నైతికంగా బాధ్యత తీసుకుంటామని చెప్పాం. ఈ కేసులో విచారణ పూర్తి కాలేదని పోలీసులే చెబుతున్నారు. ఏదీ తేలకముందే నేనే దొంగనంటూ కూటమి నేతలు కొద్దిరోజులుగా నాపై ఆరోపణలు చేస్తూనే ఉన్నారు". అయినా కూడా ఈ వ్యవహారంలో డిపార్ట్‌మెంట్ విచారణ కంటే సోషల్ మీడియా రచ్చ ఎక్కువైంది. కూటమి అనుకూల నేతలు, విశ్లేషకులు ఈ తప్పుడు ప్రచారంలో భాగం అయ్యారు. నేను పారిపోయానంటూ ప్రచారాలు చేశారు. నాపై ప్రతీకారం తీర్చుకోవాలని నా ఇంట్లో ఆడవాళ్లను ఇబ్బంది పెడుతున్నారు. ఏదో ఒక రకంగా నన్ను, నా భార్యను అరెస్ట్ చేయాలని చూస్తున్నారు" అని పేర్ని నాని ఆవేదన వ్యక్తం చేశారు.




నూతన సంవత్సర వేడుకల సందర్భంగా చెన్నై, శ్రీ కన్యకా పరమేశ్వరి ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో విద్యార్థినులకు శనివారం సామాజిక సందేశంతో కూడిన ఫేస్ పెయింటింగ్ పోటీలు నిర్వహించారు. -విల్లివాకం న్యూస్








# విజయకాంత్‌కు స్టాలిన్ నివాళి



**విల్లివాకం న్యూస్:** నటుడు మరియు డిఎండికే నాయకుడు విజయకాంత్ అనారోగ్యంతో డిసెంబర్ 28, 2023 న మరణించారు. అంతలోనే విజయకాంత్ కనుమరుగై నేడు ఏడాదవుతోంది. శనివారం ఆయన ప్రథమ వార్షికోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన స్మారక చిహ్నం వద్ద స్వచ్ఛంద సేవకులు, వివిధ పార్టీల నాయకులు నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ మాట్లాడుతూ విజయకాంత్ నిర్మలమైన మనసుకు యజమాని అని అన్నారు. ఈ మేరకు ఎక్స్ నివేదికను విడుదల చేశారు. విజయకాంత్ నిష్కళంకమైన మనసుకు, స్వచ్ఛమైన ప్రేమకు యజమాని. ఆయన భూమి నుంచి అదృశ్యమైనా మన హృదయాల్లో నిలిచిపోతారు. ఈ మేరకు ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ ఎక్స్ నివేదికను విడుదల చేశారు.

# తెలుగు భాష పలుకుబడి వినసొంపైనది..

**విజయవాడ:** "తెలుగు భాషను కాపాడుకుందాం. ఆత్మాభిమానాన్ని పెంచుకుందాం అనే నినాదంతో ఐక్యత చాటేందుకు నలుమూలల నుంచి విజయవాడకు తరలివచ్చిన వారందరికీ వందనాలు" అని సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు. విజయవాడలో జరుగుతున్న ప్రపంచ తెలుగు రచయితల ఆరో మహాసభల్లో పాల్గొని ఆయన ప్రసంగించారు."తెలుగు తల్లి ముద్దుబిడ్డ, మహోన్నత వ్యక్తి, తుది శ్వాస వరకూ తెలుగు భాష, సంప్రదాయాల పరిరక్షణ కోసం పోరాడిన యోధుడు రామోజీరావు సభా వేదిక నుంచి మిమ్మల్నందర్నీ చూస్తుంటే.. యావత్ తెలుగు ప్రపంచం నా ముందు సాక్షాత్కరిస్తోంది. విశ్వవ్యాప్తంగా ఉన్న తెలుగువారు మన సంస్కృతి, భాషను మరిచిపోకూడదని.. తెలుగు జాతి కీర్తి ప్రతిష్ఠలు నిత్యం వెలుగొందాలని కోరుకునే వ్యక్తిని నేను. తెలుగు భాషను దేశంలో వంద మిలియన్లకు పైగా మాట్లాడతారు. తెలుగుభాష పలుకుబడి వినసొంపైనది. అది సంగీతంలా ఉంటుంది. సామాన్య ప్రజలు కూడా కవితా ధోరణిలో మాట్లాడగలిగే అందమైన భాష తెలుగు. ఇంత అద్భుతమైన మన తల్లి భాష తెలుగును.. వ్యాపార, రాజకీయ ప్రయోజనాల కోసం వేరే భాష, సంస్కృతి వచ్చి కొల్లగొట్టడాన్ని మనం ఎట్టి పరిస్థితుల్లోనూ సహించరాదు" "తెలుగు భాషా, సంస్కృతిని పరిరక్షించుకున్నప్పుడే మనం గొప్పవారమవుతాం. జాతి మనుగడకు, వికాసానికి ధైర్యం కావాలి. భాష లేకపోతే.. ఎన్ని ఉన్నా చరిత్ర లేని అనాథలం, అక్షరం లేని అభాగ్యులం. మన సంస్కృతి, భాష చిరకాలం నిలిచి ఉండేలా.. శ్రీశ్రీ, ఆరుద్ర, విశ్వనాథ సత్యనారాయణ, సినారెలాంటి గొప్ప కవులు, రచయితలు.. భానుమతి, సూర్యకాంతం, జమున, సావిత్రి, గుమ్మడి, జగ్గయ్య, అక్కినేని, ఎన్టీఆర్, రేలంగి, ఎస్వీఆర్, ఘంటసాల, మంగళంపల్లి బాలమురళీకృష్ణ, ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం ఇలా ఎందరెందరో దిగ్గజాల ఘనమైన వారసత్వం మనది. ఈ వారసత్వం మరవకండి. అని జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు.

# విశాఖ పరిసర జిల్లాల్లో ఏపీటీడీసీ చైర్మన్ పర్యటన





**విశాఖపట్నం న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఏపీటీడీసీ) చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ డిసెంబర్ 26, 27 తేదీల్లో విశాఖపట్నం పరిసర ప్రాంతాల్లో పర్యటించారు. టూరిజం ప్రాజెక్టులను సందర్శించి, ఆపరేషన్లను పరిశీలించారు. సిబ్బందికి అవసరమైన సూచనలు చేస్తూ, టూరిజం ప్రాజెక్టులను మరింత అభివృద్ధి చేసేందుకు కార్యాచరణను రూపొందించారు.

విశాఖపట్నం ప్రాంతాల్లో ఉన్న ప్రస్తుత యూనిట్లతో పాటు కొత్త పెట్టుబడిదారులతో భాగస్వామ్యంపై చర్చించారు. ఈ సందర్భంగా రిషికొండ బ్లూ ఫ్లాగ్ బీచ్‌లోని సౌకర్యాల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారించి, పర్యాటకులను ఆకర్షించేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి ఆధ్వర్యంలో రూపొందించిన కొత్త టూరిజం పాలసీని అనుసరించి, టూరిజం కార్పొరేషన్‌ను ఆర్థిక స్వావలంబన దిశగా నడిపించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.

**నేపాల్ ఎంబసీతో సమావేశం:** డాక్టర్ నూకసాని బాలాజీ నేపాల్ ఎంబసీ ద్వారా ఆంధ్రప్రదేశ్ టూరిజం ప్రాచుర్యం పొందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఇరుగుపొరుగు దేశాలతో సహకారం వృద్ధి చేసి, ఉభయులకు లాభదాయకమైన ప్రాజెక్టులను రూపుదిద్దుతామని వెల్లడించారు.

**విశాఖలో సందర్శించిన ప్రాజెక్టులు:**

1. పెమ వెల్నెస్ సెంటర్
2. రిషికొండ ప్యాలెస్
3. రిషికొండ బ్లూ ఫ్లాగ్ బీచ్
4. మంగమారిపేట ట్రాన్స్‌పోర్ట్ యూనిట్
5. ఎర్రమట్టిదిబ్బలు కంటైనర్ రెస్టారెంట్
6. బే వాచ్ తొట్లకొండ
7. మంగమారిపేటలో బీచ్ రిసార్ట్ ప్రాజెక్టు పరిశీలన

చెదురుమదురు అభివృద్ధి తాకిడి నుంచి టూరిజం ప్రాజెక్టులను కాపాడి, వాటిని ఆర్థికంగా లాభదాయకంగా మారుస్తామని, రుషికొండ ప్యాలెస్ వంటి ప్రాజెక్టుల పునర్నిర్మాణం కూడా ప్రభుత్వ ప్రాధాన్యతలో ఉందని చెప్పారు.ఈ పర్యటనలో ఏపీటీడీసీ అధికారుల బృందం కూడా చైర్మన్‌తో పాల్గొంది.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధానికి ఘన నివాళి

**వేలూరు న్యూస్ :** వేలూరు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అనారోగ్యం కారణంగా మృతి చెందడం బాధాకరమని వేలూరు పార్లమెంటు సభ్యులు ఖదీర్ ఆనంద్ అన్నారు వేలూరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ డిఎంకె పార్టీ సంయుక్తంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఏ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ గత కాంగ్రెస్ పార్టీ పాలనలో దేశానికి పోలు చట్టాలను తీసుకువచ్చి ప్రజా సేవలు చేయడంలో ముందున్న వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందడం దేశానికి తీరని లోటని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కార్తికేయన్ మేయర్ సుజాత కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు టీకా రామన్ ఉపాధ్యక్షులు పి పి చంద్రప్రకాష్ వేలూరు కార్పొరేషన్ రెండవ డివిజన్ చైర్మన్



పలువురు డిఎంకె కాంగ్రెస్ పార్టీ సభ్యులు పాల్గొన్నారు

Work From Home
ఇంట్లోనే ఉంటూ నెలకు
20,000 నుంచి 50,000
వరకు సంపాదించుకునే
మంచి అవకాశం కలదు
Male & Female
22 Years ఉన్నవాళ్లు అందరూ అర్హులే
Ph : 6303158807
మాట్లాడే విధానం బాగుండాలి, & కనీసం 3 గంటలు పని చేస్తాను అని
అనుకున్న వాళ్ళు మత్రమే కావాలి & distabance ఉండకూడదు,
నిజంగా కష్టాల్లో ఉన్నవాళ్లు లేదా జాబ్ చేస్తు ఇది part time గా చేసుకొని
డబ్బులు సంపాదించాలి అని అనుకున్న
వాళ్లు మత్రమే Contact అవ్వండి Thank you

Sri Muneswara
Mob : 90032 12627 / 90032 33359
ஸ்ரீ ஸ்ரீநிவாசா ரியல் எஸ்டேட்
SRI SRINIVASA REAL ESTATE
Land Buying & Selling
No.98, Thiruneelaganda Nagar, Kavangarai, Chennai - 600 066. Email : mukeshnaveen.mg@gmail.com


# తమిళ మానిల కాంగ్రెస్ ఆధ్వర్యంలో వితరణ

**విల్లివాకం న్యూస్:** తమిళ మానిల కాంగ్రెస్ అధ్యక్షుడు జీకే వాసన్ 60వ జన్మదినాన్ని పురస్కరించుకుని జీకేఎం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మైలాపూర్‌లోని లయన్స్ వైద్య కేంద్రంలో రోగులకు పండ్లు, బిస్కెట్లు, మిఠాయిలను తమిళ మానిల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జీఆర్ వెంకటేశ్, సంఘం ప్రధాన కార్యదర్శి, లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్, పెరుంద్లైవర్ మక్కల్ పార్టీ నేత ఎన్.ఆర్. ధనబాలన్ మైలాపూర్‌లో సంక్షేమ సహాయాలు పంపిణీ చేశారు. ప్రధాన కార్యదర్శి రాజం ఎంపీ నాథన్, డిప్యూటీ




అరిమా గవర్నర్ మురుగన్, ఎంఅర్‌బి ప్రేమ్‌కుమార్ మరియు రఘు, సకాయరాజ్ రవి, శరవణన్, శ్రీనివాసన్, ఎస్‌ఆర్కె స్టీల్ రవి ఉన్నారు.

## సెంగుడ్రం హరి హర సుధ శ్రీ అయ్యప్ప సేవా సంఘం తరపున విరాళం



**సెంగుడ్రం న్యూస్:** సెంగుడ్రం హరి హర సుధ శ్రీ అయ్యప్ప సేవా సంఘం ఆధ్వర్యంలో 58వ శ్రీ అయ్యప్ప స్వామి మండలం - మకర లాంపు పూజా మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవానికి సంఘ ప్రధాన గురుస్వామి పి.వాసు గురుస్వామి నేతృత్వం వహించారు. సంఘ అధ్యక్షుడు ఎ.వి.ఎన్. దీనికి ముఖ్య నాయకత్వాన్ని అందించారు. ఈ సందర్భంగా, సెంగుడ్రం మున్సిపాలిటీ అధ్యక్షుడు కె.తమిళరసి కుమార్, రైస్ అసోసియేషన్ సభ్యులు డి.తులసింగం, జయపాల్, డి.గోబి, కోతండన్, పొన్నుసామి, సౌందరరాజన్, ఆర్.మునుసామి, టి.రమేష్, భాస్కర్, శ్రీధర్, శివ తదితరులు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. సంఘ ప్రధాన కార్యదర్శి డి.రాధాకృష్ణన్, కోశాధికారి బి.వి.రమేష్ బాబు, ఉపాధ్యక్షులు బి.ఉన్నికృష్ణన్, కార్యదర్శులు ఎస్.బాలాజీ, ఆర్.సజీవ్ కుమార్, కార్యవర్గ సభ్యులు బి.వి.గోపి, ఎస్.జయప్రకాష్(గోపి), క్లైడ్ శివకుమార్, ఎం.ఎస్. శ్రీనివాసన్, ఎస్.శ్రీనివాసన్, డి.అనిల్కు మార్, వి.కె.సురేష్, వి.రామచంద్రన్, పి.బిజు తదితరులు కార్యక్రమం విజయవంతం చేయడానికి ఎంతో కృషి చేశారు. మహిళా సేవా బృందం కూడా చక్కటి ఏర్పాట్లు చేసి ప్రజలకు అన్నదానం చేశారు.

# పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కల పెంపకం



**విల్లివాకం న్యూస్:** తిరువళ్లూరు జిల్లా మీంజూర్ యూనియన్ పరిధిలోని తంగల్ పెరుముపులం పంచాయతీలో పర్యావరణ పరిరక్షణ కోసం 6 కిలోమీటర్ల మేర 1500 మొక్కలు నాటారు. తిరువళ్లూరు జిల్లా మీంజూరు యూనియన్ పరిధిలోని తంగల్ పెరుముపులం పంచాయతీలో అత్యధికంగా ఉప్పునీటి ప్రాంతం, ఎండిపోయిన భూములను పంచాయితీ ప్రెసిడెంట్ జ్ఞానవేల్ పంచాయతీ కౌన్సిల్‌లో ఏవిధంగా మార్చి పర్యావరణాన్ని పరిరక్షించాలనే విషయంపై చర్చించారు. అందుకనుగుణంగా ఉప్పునీటిలో పెరిగే మొక్కలు, చెట్లను పెంచాలని నిర్ణయించి అందుకు సంబంధించిన చెట్లను, మొక్కలను సామాజిక కార్యకర్తల నుంచి పొంది మొక్కలు నాటడం ప్రారంభించారు. తంగల్ పెరుంపులం పంచాయతీ పరిధిలోని ఇడియన్ పూల్ నుంచి తంగల్ గ్రామం వరకు 6 కి.మీ రహదారి పొడవునా మొక్కలు నాటే ప్రణాళికలో మొదటి దశలో వెయ్యి మొక్కలు నాటారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తుం డటంతో మొక్కలు పెరిగేందుకు వాతావరణం అనుకూలంగా ఉండడంతో శనివారం 500 మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మండల ఉప జిల్లా అభివృద్ధి అధికారి సురేష్, పంచాయతీ కార్యదర్శి కలైవాణి, ప్రజా సంక్షేమ అధికారి దాస్, సామాజిక కార్యకర్త ఏకాత్సరం ఉన్నారు. 4 కిలోమీటర్ల మేర మొక్కలు నాటే పనులు పూర్తయ్యాయి. ఇంకా రెండు కిలోమీటర్ల మేర మొక్కలు నాటాల్సిన పని ఉంది.. ఈ పనిలో నిమగ్నమై ఉన్న 180 మంది సామాజిక కార్యకర్తలకు పంచాయతీ కౌన్సిల్ అధ్యక్షుడు జ్ఞానవేల్ మధ్యాహ్న భోజనం పెట్టారు.

## పామకలో రామదాస్-అన్బుమణి ఘర్షణ : సయోధ్య చర్చల కోసం కమిటీ ఏర్పాటు



**అన్నా నగర్ న్యూస్:** విల్లుపురం జిల్లా వానూరు సమీపంలోని పట్టనూరులో పామక నూతన సంవత్సర ప్రత్యేక సాధారణ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి పార్టీ వ్యవస్థాపకుడు డాక్టర్ రామదాస్, అధ్యక్షుడు అన్బుమణి రామదాస్ హాజరయ్యారు. సభ ప్రారంభంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి 2 నిమిషాల మౌనం పాటించిన అనంతరం, పార్టీ వ్యవహారాలపై చర్చలు ప్రారంభమయ్యాయి. అయితే, రాష్ట్ర యువజన అధ్యక్షుడిగా ముకుందన్ నియామకం అంశంపై రామదాస్, అన్బుమణి మధ్య వేదికపైనే తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. పార్టీ వ్యవస్థాపకుడి నిర్ణయానికి అభ్యంతరం వ్యక్తం చేసిన అన్బుమణి, ఇది పార్టీ నిర్వహణలో జటిల పరిస్థితులు సృష్టించింది. ఈ పరిణామం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. సయోధ్య కోసం పామక సీనియర్ నేతలతో చర్చలు జరుగుతుండగా, పార్టీ ఏకతైక్యతను కాపాడేందుకు జీకే మణి నేతృత్వంలో కమిటీ ఏర్పాటు చేసినట్లు సమాచారం. ఈ కమిటీ రేపు అన్బుమణితో చర్చలు జరపనుంది.

## 29న వేలూరులో జిల్లా స్థాయి చెస్ ఛాంపియన్‌షిప్ జరగనుంది

**వేలూరు** : వేలూరు, కాట్పాడి తాలూకా చతురంగ కజగం, పరాస్ మహల్ బవిత్ర చెస్ అకాడమీ వింధామ్ చెస్ అకాడమీ సంయుక్తంగా జిల్లా స్థాయి చెస్ ఛాంపియన్‌షిప్‌ను ఆదివారం 29న కాట్పాడి బ్రహ్మపురం ఏరియాలోని పరాస్ మహల్ మండపంలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించనున్నారు.

అపయ కుమార్ జైన్ గౌరవ అతిథిగా పాల్గొంటారు మరియు విజేతలుగా నిలిచిన స్త్రీ పురుషులకు బహుమతులు మరియు సర్టిఫికెట్లు మరియు స్మారక కప్పులు మరియు సర్టిఫికేట్లను ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా తమిళనాడు రాష్ట్ర చెస్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు మణికంద సామి హాజరవుతారు ప్రత్యేక ఆహ్వానితుడు.

15 1 19 మరియు 25 వయస్సు గల స్త్రీ పురుషులిద్దరూ పాల్గొనవచ్చు మొత్తం 80 బహుమతి ట్రోఫీలు మరియు సర్టిఫికేట్లు




ఇవ్వబడతాయి పోటీలో గెలుపొందిన మొదటి ఇద్దరు విద్యార్థులు రాయ వెల్లూర్ చెస్ క్లబ్ దిండిగల్ కరూర్ తిరుపత్తూరు చెంగల్పట్టు తరపున రాష్ట్ర ప్రవేశ రుసుము చెల్లించి పాల్గొంటారు. స్థాయి ఛాంపియన్‌షిప్ టోర్నమెంట్ వచ్చే ఏడాది ఏప్రిల్, మే నెలల్లో జిల్లాల్లో నిర్వహించే ఈ జిల్లా స్థాయి ఛాంపియన్‌షిప్ చెస్ టోర్నమెంట్‌కు సంబంధించిన ఏర్పాట్లను కాట్పాడి తాలూకా చెస్ అసోసియేషన్ సెక్రటరీ మనోకరణ్ పవిత్ర చెస్ అకాడమీ రవి 92453468 17, విజ్ఞమ్ పరమేష్ 92453468 17 నంబర్లలో సంప్రదించవచ్చు.

## ఉదయనిధి స్టాలిన్ జన్మదిన సందర్భంగా పుళల్ డీఎంకే సంక్షేమ కార్యక్రమాలు

**సెంగుడ్రం, న్యూస్:** తమిళనాడు ఉప ముఖ్యమంత్రి మరియు డీఎంకే యువజన కార్యదర్శి ఉదయనిధి స్టాలిన్ జన్మదినాన్ని పురస్కరించుకుని, చెన్నై నార్త్ ఈస్ట్ జిల్లా పుళల్ యూనియన్ డీఎంకే తరఫున వడకర్రై పంచాయతీ సమీపంలో బహిరంగ సభ మరియు సంక్షేమ సహాయ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పుళల్ యూనియన్ ఇన్‌ఛార్జ్ న్యాయవాది ఎస్. అద్భుత రాజ్ నేతృత్వం వహించగా, చెన్నై ఈశాన్య జిల్లా కార్యదర్శి మరియు మాధవరం ఎమ్మెల్యే ఎస్. సుదర్శనం సంక్షేమ సహాయ



కార్యక్రమాలను ప్రారంభించారు. ప్రత్యేక అతిథులుగా ద్రవిడ ఉద్యమ తమిళ మండలి అధ్యక్షుడు ప్రొ. వీరపాండియన్, ద్రవిడర్ కజగం డిప్యూటీ జనరల్ సెక్రటరీ అడ్వకేట్ సీ.ఎం. మతివథని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో డీఎంకే నేతలు జె. జైమథన్, టి. రామకృష్ణన్, మీసా మతివానన్, పుఝల్ ఎం. నారాయణన్, ఆర్.టి. మదన్ కుమార్, తంగ మణి తిరుమల్, శాంతి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. వివిధ విభాగాల సభ్యులు, జట్ల నిర్వాహకులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.






# శ్రీ చంద్రప్రభు జైన్ కళాశాల 22వ స్నాతకోత్సవం


**విల్లివాకం న్యూస్:** మీంజూర్‌లోని శ్రీ చంద్రప్రభు జైన్ కళాశాలలో శనివారం ఉదయం 22వ స్నాతకోత్సవం ఘనంగా జరిగింది. దీనికి భగవాన్ మహావీర్ అరంగం వేదికయింది. కళాశాల సెక్రటరీ శ్రీ లలిత్ కుమార్ ఓ జైన్ ప్రారంభోప న్యాసం చేశారు. ఆయన మాట్లాడుతూ ఈ వేడుకను ప్రారంభించి పట్టభద్రులను చూడడం నా అదృష్టంగా భావిస్తున్నాను. అనంతరం పిబిఎ విభాగాధిపతి వి.కళాచెల్వం విశిష్ట అతిథి ప్రవీణ్ తాటియాను పరిచయం చేసి సత్కరించారు. అనంతరం కళాశాల ఇన్ ఛార్జి ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.సుజాత 25 ఏళ్లుగా ఉన్నత విద్యలో అత్యుత్తమ సేవలందిస్తున్న కళాశాల వార్షిక నివేదికను చదివి వినిపించారు. ఆపై ప్రత్యేక అతిథి ప్రవీణ్ తాటియా (సభ్యుడు, రాష్ట్ర మైనారిటీల కమిషన్, తమిళనాడు ప్రభుత్వం) గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన విద్యార్థులందరికీ ముఖ్యోపన్యాసం చేస్తూ, మీరు మీ జీవితంలో ఒక యుగపు విజయా న్ని సాధించారు. ప్రతి నిర్ణయాన్ని ప్రశాంతంగా తీసుకోవాలి. విద్య ఉత్తమ ఆయుధం. కుటుంబం, సమాజం మరియు దేశం వంటి అనేక రంగాలలో రాణించాలని హృదయపూర్వక శుభాకాంక్షలతో ఆయన ముగించారు. అనంతరం డాక్టర్ ఎన్. సుజాత సిఎం(పి) స్నాతకోత్సవ ప్రతిజ్ఞను చదివి అర్హులైన విద్యార్థులకు పట్టాలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో నేమిచంద్ హెచ్. ఖతారియా కళాశాల అధ్యక్షుడు, కోశాధికారి జావర్‌చంద్, కళాశాల మాజీ అధ్యక్షుడు కందిలాల్ సంఘ్వీలు హాజరై సన్మానించారు. పై ఉత్సవంలో 281 మంది విద్యార్థులు బ్యాచిలర్‌లో మరియు 46 మంది విద్యార్థులు మాస్టర్‌లో పట్టభద్రులయ్యారు. ఇందులో చెన్నై యూనివర్సిటీ ర్యాంకింగ్‌లో 9 మంది విద్యార్థులు రికార్డు సృష్టించారు. ఆంగ్ల విభాగాధిపతి శ్రీమతి ఎం.విజయలక్ష్మి మరియు పి.అనూష (యుపి) ఈకార్యక్రమాన్ని నిర్వహిం చారు. కార్యక్రమం ముగింపులో గణిత శాస్త్ర విభాగాధిపతి ప్రొఫెసర్ శ్రీ. ఎస్.ముత్తుకుమార్ కృతజ్ఞతలు తెలపగా జాతీయ గీతాలాపనతో వేడుక ముగిసింది.

## జమ్మూకశ్మీర్‌లో భారీగా హిమపాతం

ఉత్తర భారతం చలికి వణుకుతోంది. జమ్మూ కశ్మీర్, హిమాచల్ ప్రదేశ్‌లలో భారీగా మంచు కురుస్తోంది. శుక్రవారం నుంచి విపరీతంగా మంచు కురుస్తుండటంతో జమ్మూకశ్మీర్‌లోని పలు ప్రాంతాలు శ్వేతవర్ణంలోకి మారిపోయాయి. దీంతో పలు రవాణా సర్వీసులకు అంతరాయం కలిగినట్లు అధికారులు పేర్కొన్నారు. శ్రీనగర్-జమ్మూ జాతీయ రహదారి, మొఘల్ రోడ్డును మూసివేసినట్లు తెలిపారు. ప్రతికూల వాతావరణం కారణంగా శ్రీనగర్ విమానాశ్రయం నుంచి సర్వీసులు నిలిపివేశామన్నారు. రైల్వే ట్రాక్‌లపై భారీగా మంచు పేరుకుపోవడంతో బనిహాల్-బారాముల్లాల మధ్య పలు రైళ్లను రద్దు చేశామని పేర్కొన్నారు. విపరీతంగా కురుస్తున్న హిమపాతం వల్ల శ్రీనగర్-జమ్మూ జాతీయరహదారిపై ట్రాఫిక్‌కు అంత రాయం ఏర్పడిందని, దాదాపు 2,000 వాహనాలు నిలిచిపోయాయని అధికారులు తెలిపారు. దీనిపై ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా సోషల్‌మీడియా వేదికగా స్పందిస్తూ.. "నేను ఈరోజు జమ్మూ నుంచి శ్రీనగర్‌కి వెళ్లాను. బనిహాల్ నుంచి శ్రీనగర్ వరకు మంచు తెరిపివ్వకుండా కురుస్తూనే ఉంది. పరిస్థితులు ప్రమాదకరంగా ఉన్నాయి. ఖాజిగుండ్ వద్ద దాదాపు 2,000 వాహనాలు మంచులో కూరుకుపోయాయి. ముందుగా భారీ వాహనాలను తరలించడానికి అధికారులు చర్యలు తీసుకుంటున్నారు" అని పేర్కొన్నారు. ఈనేపథ్యంలో వాతా వరణ పరిస్థి తుల్లో విపరీతమైన మార్పు కారణంగా శ్రీనగర్‌కు వెళ్లే విమానాలను రద్దు చేసినట్లు ఇండిగో ఎయిర్ లైన్స్ తెలిపింది. మరోవైపు కశ్మీర్ విశ్వవిద్యాలయం పరిధిలో శనివారం జరగాల్సిన అన్ని పరీక్షలను వాయిదా వేసినట్లు విద్యాశాఖా ధికారులు పేర్కొన్నారు. శ్రీనగర్‌తో పాటు, గందర్‌బల్, అనంత్‌నాగ్, కుల్గాం, షోపియాన్, పుల్వామా జిల్లాల మైదానాల్లో కూడా ఈసీజన్‌లో మొదటి హిమపాతం నమోదైంది.

## అన్నా యూనివర్సిటీ ఘటనపై అన్నామలై ఆగ్రహం





**గిండీ న్యూస్:** చెన్నైలోని అన్నా యూనివర్సిటీ క్యాంపస్‌లో విద్యార్థినిపై లైంగిక దాడి ఘటన తమిళనాడులో సంచలనం సృష్టించింది. ఈ ఘటనకు సంబంధించి అరెస్టయిన జ్ఞానశేఖరన్ డీఎంకేకు చెందిన వ్యక్తి అని ప్రతిపక్షాలు ఆరోపించగా, డీఎంకే ఈ ఆరోపణలను ఖండించింది. ఈ ఘటనపై స్పందించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు అన్నామలై, బాధిత విద్యార్థినికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే, డీఎంకే ప్రభుత్వ తీరును ఎండగడుతూ, శుక్రవారం తన నివాసం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ నిరసనపై పలువురు రాజకీయ నేతలు, ప్రముఖులు విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా, నటుడు సత్యరాజ్ కుమార్తె దివ్య ప్రశ్నిస్తూ, మణిపూర్ సమస్యపై బీజేపీ ఎందుకు మౌనంగా ఉందని అన్నామలైని నిలదీశారు. అదేవిధంగా, కరోనా సమయంలో బీజేపీ ప్రభుత్వ నిర్ణయాలను కూడా ఆమె ప్రశ్నించారు. ఈ పరిణామాలు రాష్ట్ర రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.

## అన్నా యూనివర్సిటీలో విద్యార్థుల భద్రతపై తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్. రవి సమీక్ష






**గిండీ న్యూస్:** అన్నా యూనివర్సిటీ క్యాంపస్‌లో జరిగిన విద్యార్థినిపై అత్యాచారం ఘటన రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపింది. ఈ కేసులో కొత్తూరుపురానికి చెందిన జ్ఞానశేఖరన్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ప్రస్తుతం ఈ కేసు చెన్నై హైకోర్టులో కొనసాగుతోంది. తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్. రవి ఈ ఘటనపై ప్రత్యేక విచారణ చేపట్టారు. అన్నా యూనివర్సిటీ భద్రతాపరమైన అంశాలపై గవర్నర్ సమీక్ష నిర్వహించారు. బాధితురాలి ఘటనకు సంబంధించి అంతర్గత విచారణ కమిటీని ఏర్పాటు చేయాలని సూచించారు. అదనంగా, యూనివర్సిటీకి చెందిన 25 మంది విద్యార్థుల అభిప్రాయాలను గవర్నర్ స్వయంగా వినిపించారు. విద్యార్థుల భద్రత, గార్డుల సమర్థత వంటి అంశాలపై అధ్యయనం చేసి సంబంధిత అధికారులకు పలు సూచనలు అందించారు.




## కొత్త సంవత్సరం వేళ.. చలో అయోధ్య..



**ఢిల్లీ :** కొత్త సంవత్సరం వేళ అయోధ్య నగరం పర్యటకులతో కళకళలాడనుంది. నూతన ఏడాదిలోకి అడుగుపెట్టడం, అలాగే బాల రాముడు కొలువుదీరి సంవత్సరం పూర్తి కావొస్తుండటంతో భారీగా భక్తులు తరలిరానున్నారు. దాంతో ఎలాంటి నిర్వహణ లోపాలు తలెత్తకుండా అధికారులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. అలాగే దర్శన వేళలు పెంచుతూ రామ జన్మభూమి తీర్థట్రస్ట్ నిర్ణయం తీసుకుంది. "భక్తులకు స్వాగతం పలికేందుకు అంతా సిద్ధంగా ఉంది. జనవరి 15 వరకు హోటల్ గదులన్నీ ముందుగానే బుక్ అయ్యాయి" అని స్థానిక హోటల్ యజమాని అంకిత్ మిశ్రా వెల్లడించారు. చాలా తక్కువ సంఖ్యలో మాత్రమే గదుల లభ్యత ఉందని జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఇదే అదనుగా కొందరు హోటళ్ల యజమానులు ఒక్కరోజుకు రూ.10వేల వరకు వసూలు చేస్తున్నట్లు వెల్లడించాయి. "రాముడి ఆలయం, హనుమాన్‌గర్హి, లతాచౌక్, గుప్తర్ ఘాట్, సూరజ్‌కుండ్, ఇతర ప్రఖ్యాత స్థలాల వద్ద భారీగా భద్రతా ఏర్పాటు చేశాం" అని అయోధ్య పోలీసు ఉన్నతాధికారులు వెల్లడించారు. ఈ ఏడాది జనవరి 22న అయోధ్య రామ మందిరంలో బాలరాముడి ప్రాణప్రతిష్ఠ అత్యంత వైభవంగా జరిగిన సంగతి తెలిసిందే. ప్రధాని నరేంద్రమోదీ చేతుల మీదుగా బాలరాముడికి గర్భగుడిలో ప్రాణప్రతిష్ఠ శాస్త్రోక్తంగా జరిగింది. ఆ వేడుకకు దేశ, విదేశాల్లోని అత్యంత ప్రముఖులు, స్వామీజీలు కలిపి దాదాపు 7 వేల మంది విచ్చేశారు. రాజకీయ, సినీ, క్రీడా రంగానికి చెందిన ప్రముఖులు ప్రాణప్రతిష్ఠ వేడుకను ప్రత్యక్షంగా వీక్షించి పులకించిపోయారు. అయోధ్య, వారణాసి ఆలయాలను దర్శించు కునే భక్తుల కారణంగా.. ఉత్తరప్రదేశ్‌కు పర్యటకులు భారీగా తరలివస్తుం టారు. "రామ మందిర ప్రారంభం తర్వాత మొదటి ఆరు నెలల్లో యూపీకి పర్యటకుల రాక గణనీయంగా పెరిగింది. ఒక జనవరిలోనే రికార్డు స్థాయిలో ఏడుకోట్లమంది సందర్శిం చారు" అని ఇటీవల యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలిపింది.

